


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 13, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## కేసీఆర్ సారథ్యంలో సంక్షేమ పథకాల

# ప్రగతి పరుగులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ లో ముఖ్య అతిథిగా పాల్గొని, సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ పివి గౌతమ్, కమిషనర్ విష్ణు వారియర్ గార్లతో కలిసి జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు. అనంతరం 2కే రన్



లో ముఖ్య అతిథులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీరజ గారు, అసిస్టెంట్ కలెక్టర్ స్నేహలత గారు, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభి గారు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు, కార్పొరేటర్లు, కర్నాటి కృష్ణ గారు, నీరజ గారు, దండా జ్యోతి రెడ్డి గారు, రాపర్తి శరత్ గారు, సతీష్ గారు, నిరంజన్ రెడ్డి గారు, శేషగిరి రావు గారు మరియు పెద్ద ఎత్తున ఖమ్మం నగరవాసులు, ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ దినోత్సం

# ఘనంగా నిర్వహించాలి



- కలెక్టర్ వీపీ.గౌతమ్
- మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రోజువారి చేయవలసిన కార్యక్రమాలు మహిళా సంక్షేమ, వైద్య ఆరోగ్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, గిరిజనోత్సవం, మంచి నీళ్ల



పండుగ, హరితోత్సవం వేడుకలపై జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆర్.డి.ఓలు, తహశీల్దారులు, ఎం.పిడి.ఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఫారెస్టు, సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో సోమవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు నిర్వహించే మహిళా సంక్షేమ దినోత్సం ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, జర్నలిస్టులు, డ్రైవర్లు, క్రీడాకారులు, కళాకారులు ఇతర మహిళలను సత్కరించాలన్నారు. నియోజక వర్గస్థాయిలో వేదికలలో అన్ని ఏర్పాట్లతో నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కాకుండా పల్లె, బస్తీ దావాఖానాలు ఏర్పాటు చేసి అత్యధునిక వైద్య పరికరాలు, మిగతా 2లో..

## పంట పరిహారం పంపిణీలో అక్రమాలు

# రైతుల నిరసన

- భారీగా నష్టపోయిన రైతులకు అరకొర పరిహారం
- అరకొరగా నష్టపోయిన వారికి భారీగా నగదు జమ
- అవకతవకలపై విచారణ జరిపి నష్టపోయిన రైతులకు సరైన పరిహారం అందించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వనం నాగయ్య, కెరటం న్యూస్

మార్చి ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపా యలు నష్టపరిహారం ప్రకటించింది. మార్చి చివరివారంలో ఏప్రిల్, మొదటి,రెండో వారంలో పంట నష్టంపై వ్యవసాయ అధికారులు సర్వే జరిపి సర్వే నెంబర్, రైతుల ఆధారంగా జాబితా తయారు చేసింది వాస్తవ పంట నష్టపరిహారం జాబితా కు రైతులకు అందిన నష్టపరిహారం కు ఎలాంటి పోతన లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, సోమవారం కొణిజర్ల మండలం చిన్న మునగాల రైతులు తాము సాగు చేసి నష్టపోయిన విస్తీర్ణంకు తమ బ్యాంకు ఖాతాలో పరిహారం జమ కాలేదు అని సర్వే అధికారులు తమ పంట పరిశీలించి అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని ధృవీకరణ చేసి ఇప్పుడు వరకు జాబితా రైతులకు చూపించి కుండా అరకోరగా నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం మిగతా 2లో..



## పంట పరిహారం పంపిణీలో అక్రమాలు

# రైతుల నిరసన

(మొదటిపేజీ తరువాయి..)

అందించి, పూర్తిగా పంట నష్టపోయి ఉన్న రైతులకు నామా మాత్రం పరిహారం అందించారని దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వైరా డివిజన్లు వ్యవసాయ అధికారి ఎడిఏ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ మార్చి 23న స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నా పంటలను పరిశీలించి ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించి వ్యవసాయ అధికారుల ద్వారా పంట నష్టం పై సర్వే చేయించారని సర్వే జాబితా గ్రామపంచాయతీ స్థాయిలో నష్టపరిహారం జాబితా బహిరంగపరచాలని అలా కాకుండా 80 రోజులు పాటు పరిహారం విడుదల చేయకుండా మొక్కజొన్న పూర్తిగా తొలగించి కొత్త వ్యవసాయం ప్రారంభించిన తర్వాత పంట నష్టపరిహారం రైతుల అకౌంట్లో అరకొరగా జమ చేయటం జరిగిందని రాంబాబు అన్నారు,అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఒత్తిళ్లకు లొంగిన వ్యవసాయ అధికారులు తప్పుడు నివేదికలు తయారుచేసి కొందరు రైతులకు తక్కువ పరిహారం అందే విధంగా జాబితాలు సిద్ధం చేశారని వెంటనే సమగ్ర విచారణ జరిపి మొదటి రూపొందించిన జాబితా థ్రడ్ పార్టీ ఎంక్వయిరీలో రూపొందించిన జాబితా డబ్బులు పంపిణీ విడుదల చేసిన జాబితాలు గ్రామాల్లో బహిరంగపరిచి వాస్తవాలను రైతులకు వివరించాలని డిమాండ్ చేశారు. ఇంత కాలయాపన వెనుక మోసపూరిత పంట నష్టపరిహారం పంపిణీ ఉంటుంది అని రైతులు ఊహించలేదని జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు సోసైటి డైరెక్టర్లు సంక్రాంతి నర్సయ్య, పాపగంటి సుదర్శన్, తోట నాగేశ్వరరావు, బాజ్యోజ్ రమణ, తాతా నగేష్, చావా రవీంద్ర, సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

# దరఖాస్తుదారుల వినతులు పరిష్కరించాలి

### -గ్రీవెన్స్ డేలో వినతులు స్వీకరించిన కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



దరఖాస్తు దారుల వినతులను వీల్కెనంత త్వరగా పరిష్కార మార్గం చూపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాపురం గ్రామం చింతకాని మండలంకు చెందిన రావుట్ల వెంకటాచారి తనకు వృద్దాప్య పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయితీలో నిర్మించిన సిసి రోడ్లు నాణ్యత లేకుండా నిర్మించడం జరిగిందని అట్టి పనులపై విచారణ జరిపించగలరని గ్రామ ఉప సర్పంచ్ బానోతు బాబు సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కు సూచించారు. తిరుమలాయపాలెం మండలం తాళ్ళచెర్వు గ్రామంకు చెందిన దొంతరబోయిన అచ్చయ్య తనకు తాళ్ళచెర్వు గ్రామంలో సర్వేనెం.39/అ1/1, 39/ఆ3/1లో ఎకరం 2.20 గుంటల భూమి కలదని తన భూమిని తన కుమారుడు సాగు చేయనివ్వకుండా, కౌలుకు ఇచ్చుకోకుండా తన కుమారుడు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. నేలకొండపల్లి మండలంకు చెందిన పి.రమేష్ మండలంలో నిబంధలకు విరుద్ధంగా వైన్స్ షాపు నడిపిస్తు అధికధరలకు మద్యం విక్రయిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకో గలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన రావుట్ల సురేష్ తనకు రేషన్ కార్డు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి సూచించారు. కూసుమంచి మండలం జుజ్జులరావుపేటకు చెందిన అట్టూరి శ్కైలజ తాను మిస్సింగ్ సర్వేనెంబరు చేర్చుకొనుటకు దరఖాస్తు సమర్పించడం జరిగినదని సర్వేనెం.31అ నందు 0.14 గుంటల భూమిని చేర్చగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓ.ఎస్.డి ధరణి విభాగంకు సూచించారు. కామేపల్లి మండలం రెవెన్యూ ముచ్చర్ల గ్రామం సాతానిగూడెం గ్రామ పరిధిలో సర్వేనెం.173లో 1.ఎ%--%35 గుంటల భూమి తన స్వాధీనంలో కలదని అట్టి భూమికి పట్టాదారు పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహాశీల్దారును ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన

# లింగాల కమల్ రాజు

చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండలం జగన్నాథపురం గ్రామం లో ఎంపిపీ కోపూరి పూర్ణయ్య గారి తమ్ముడు కొపూరి రవి దశ దిన ఖర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రామక్రిష్ణపురం గ్రామం లో కురుకుంట్ల రవీందర్ రెడ్డి తండ్రి కురుకుంట్ల పెద్దసైదారెడ్డి దశ దిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.






### మహిళా సంక్షేమ దినోత్సం

# ఘనంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి..)

మెరుగైన అన్ని వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందనే అంశాన్ని ప్రజల్లో తీసుకువెళ్లాలన్నారు. వచ్చే వర్షాకాల సీజన్‌లో సీజనల్ వ్యాధుల బారీన పడకుండా పరిశుభ్రత, పారిశుధ్యం కార్యక్ర మాలు చేపట్టి పల్లెల్లో చేపట్టిన పనుల పురోగతిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పల్లె ప్రగతి దినోత్సవం, ఉత్తమ సర్పంచులకు సన్మానం, గ్రామాలలో జరిగిన పనులుపై గ్రామ ప్రజలకు తెలియపర్చాలన్నారు. ర్యాలీగా వెళ్లి పనులు అన్ని రకాల పనులు రోడ్లు, సైడు కాలువలు, మనఊరు-మనబడి పనులు, గ్రామపంచాయితీ బిల్డింగ్‌ల నిర్మాణం నాడు నేడు పనులపై ఛాయచిత్ర ప్రదర్శణలు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తమ సర్పంచ్‌లు ఎంపిపిలను సన్మానం చేయాలన్నారు.

నగరం, పట్టణాల్లో పట్టణ ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులు సిసిరోడ్లు, డ్రైనేజీలు, జంక్షన్‌లు, పార్కులు, సెంట్రల్ లైటింగ్ తదితర అభివృద్ధి పనులను కార్పోరేటర్లు, కౌన్సిలర్లు తమ పరిధిలో ర్యాలీలు నిర్వహించి ప్రగతిని వివరించాలన్నారు. గిరిజనోత్సవం సందర్భంగా తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసుకొని అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకంగా రూపొందించిన జరిగిన ప్రగతిని తెలియజేయాలన్నారు. నాడు త్రాగు, సాగునీటికి పడిన ఇబ్బందులు నేడు ప్రణాళికా బద్ధంగా ప్రాజెక్టులు నిర్మించి చెరువులను ఏర్పాటు చేసుకొని త్రాగు, సాగునీటి కొరతను నిర్మూలించగలిగామన్న విషయాన్ని తెలియజేప్పాలన్నారు. రెండు పంటలకు సాగునీరు అందిస్తు, బిందేలతో రోడ్లపైకి వచ్చే పరిస్థితి నుండి మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి నల్లా ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విషయాన్ని తెలియజెప్పాలన్నారు. హరిత తెలంగాణను నిర్మించుకొంని రాష్ట్రాన్ని పచ్చదనం పరిశుభ్రతతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరిగిందన్నారు.

అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, జిల్లా అటవీ శాఖాధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, పంచాయితీరాజ్ సీ.ఇ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా?మాలతి, బి సి వెల్ఫేర్ అధికారిణి జ్యోతి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డా?బి.వెంకటశ్వర్లు, అసిస్టెంట్ ఫ్రోఫెసర్ సి.సరిత, ఆర్.డి.ఓలు రవీంధ్రనాద్, సూర్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్.ఇ రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.




# ఎస్టీలకు గిరిజనబంధు అమలు చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఎస్సీల తరహాలో ఎస్టీలకు కూడా మేనేజర్ బంధు అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా త్వరలో గిరిజన బంధు అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు దీనిపై స్పందించక బోవటం దారుణం అన్నారు. ఇది ఎస్టీల పట్ల వివక్షత చూపటం చూపటమైనదని విమర్శించారు. అలాగే మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామన్న అంశం, పోడు భూముల విషయం ను నాన్చినట్టుగా గిరిజన దళిత బంధును కూడా నాన్చడం సరికాదన్నారు. వెంటనే గిరిజన దళిత బంధుపై స్పష్టమైన ప్రకటన చేసి పథకంను సత్వరమేప్రారంభించాలని , లేనిపక్షంలో దశలవారీ కార్యాచరణ చేపట్టి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జంపా నాయక్, కొటేశ్ నాయక్, వీరన్న నాయక్, మోహన్ నాయక్ , రమ్య ,రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 2కే రన్ విజయవంతం

మధిర,జూన్12 కెరటం న్యూస్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వైరా సబ్ డివిజన్ పరిధిలోని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ మధిర నియోజకవర్గ పరిధిలో 2కె రన్ కార్యక్రమాన్ని సీఐ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మధిర నియోజకవర్గ ప్రజలు మధిర, ఎర్రుపాలెం, బొనకల్, చింతకాని మరియు ముదిగొండ మండలాల ప్రజలు, యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అదేవిధంగా వివిధ వ్యాపార రంగాల వారు మరియు నియోజకవర్గ అధికారులందరూ పాల్గొన్నారు. స్థానిక వైయస్సార్ సెంటర్ నుండి ఆర్ వి కాంప్లెక్స్ వయా రైల్వే స్టేషన్ కట్టమైసమ్మ గుడి టాంక్ బండ్ వరకూ అనంతరం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన సభా వేదికలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళి మాట్లాడుతూ పోలీసు వారి పిలుపుమేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు ప్రజాప్రతినిధులు పాత్రికేయులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని టూ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న వారి అందరికీ టీషర్ట్ మరియు క్యాప్ పోలీసు వారు అందజేశారు. కార్యక్రమంలోని నియోజకవర్గంలో ఉన్న పోలీస్ స్టేషన్ సంబంధించిన ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, మధిర మున్సిపాలిటీ సిబ్బంది, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నున్నా నాగేశ్వరరావు

నేలకొండపల్లి, కెరటం న్యూస్:

మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో సోమవారం జరిగిన సిపిఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి మారుతి సూర్యనారాయణ మాధవి దంపతుల కుమార్తె హిమబిందు, కుమారుడు శ్రీరాఘవ ఓణీలు, పంచకట్టు వేడుకకు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల లక్ష్యాలకు అనుగుణంగా పిల్లలు చదువులో రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకొని పేరు ప్రఖ్యాతులు సాధించాలని చిన్నారులకు సూచించారు. జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, మార్తి కొండలరావు, నూతలపాటి అప్పారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం, అన్నదానం

ఎర్రుపాలెం, జూన్12 కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కమిషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వులను అనుసరించి సోమవారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఉచిత ప్రసాద వినియోగము జరుపబడినది. సాయంత్రం 6-30 నుండి శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వేద పండితులు, ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ఉప్పల సుదర్శన శాస్త్రి, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కే.విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ డి.సోమయ్య, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి: పీడీఎస్‌యూ

**- ప్రభుత్వ విద్యా సంస్థలలో కూలింగ్ వాటర్ ఏర్పాటు చేయాలి**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థలలో కూలింగ్ వాటర్‌ను ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ. జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని సకాలంలో టెస్ట్ బుక్స్ అందించాలని పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటూ కోట్లు కోట్లు ఖర్చు పెడుతున్నారు ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు



అవస్థలు పడుతుంటే కంటికి కనపడకుండా ఉన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ విద్య సంస్థలలో కూలింగ్ వాటర్ విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్ కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు అందరికి ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ విద్యాసంస్థలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారన్నారు తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యలు పరిష్కరించని ఎడల పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు.గోపి ఆర్కే సాగర్ రవికుమార్ మణికంఠ పాల్గొన్నారు.

# మద్యం షాపులను అరికట్టాలి

**- మద్యంషాపు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- సిపిఐఎంఎల్ ప్రజాపంథా డిమాండ్**

నేలకొండపల్లి, కెరటం న్యూస్:



నేలకొండపల్లి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ మద్యం షాపులను అరికట్టాలని సిపిఐఎంఎల్ ప్రజాపందా నేలకొండపల్లి ముదిగొండ సంయుక్త మండల కమిటీలు డిమాండ్ చేశాయి. సోమవారం అక్రమ మద్యం షాపులను అరికట్టాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి సివైపుల్లయ్య డివిజన్ నాయకులు పగిడికత్తుల రాందాస్ పార్టీ మండల కార్యదర్శి చిర్రాభిక్షం అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలతకు ప్రతినిధి బృందం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సివై పుల్లయ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ బెల్ట్ షాపులను నిర్వహిస్తూ, ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం విక్రయిస్తూ పేదల డబ్బును కొల్లగొడుతున్నారని విమర్శించారు. మద్యం షాపు యజమానులు ఎక్సైజ్ అధికారులు సిండికేట్ గా మారి ఎటువంటి అనుమతి లేకుండా షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా నిర్వహిస్తున్నన బెల్ట్ షాపులతో, పేదల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు గ్రామాలు తిరగకుండా, బెల్ట్ షాపులను అరికట్టకుండా చోద్యం చూస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం షాపుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామన్నారు.



## మధిర మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు ప్రారంభం

మధిర,జూన్12 కెరటం న్యూస్

మధిర మార్కెట్ యార్డ్‌లో మిర్చి కొనుగోలను మార్కెట్ యార్డ్ కార్యదర్శి జి సత్యనారాయణ,ప్రత్యేక కార్యదర్శి లక్ష్మణులు సోమవారం ప్రారంభించారు. వేసవి సెలవుల అనంతరం తిరిగి ప్రారంభించిన రోజే25000 రూపాయల అధిక ధర పలకడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలుదారులు రైతులు పాల్గొన్నారు.

# పుస్తకాన్ని సరియైన దృక్పథంతో చదవాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పుస్తకాన్ని సరియైన ధృక్పథంతో చదవాలని ప్రముఖ విద్యావేత్త,కవి రవిమారుత్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా లకారంటాంక్ బండ్ వేదిక మీద ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడెమీ సభ్యులు ప్రసేన్ అధ్యక్షతన పారుపల్లి అజయ్ కుమార్ రాసిన పుస్తకం -నమస్తుభ్యం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ పుస్తకం పఠనం వల్ల జీవితానికి అద్భుతమైన జీవనధృక్పథం ఏర్పడుతుందన్నారు. అనంతరం ప్రముఖ కవి పుస్తకాన్ని పరిచయం చేస్తూ ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులకు భిన్నంగా,జ్ఞాన సమాజాన్ని నిర్మించుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు.డబ్బులు సంపాదించడం తేలిక, జ్ఞానాన్ని సంపాదించడం కష్టం అన్నారు. కార్యక్రమంలో దుర్గా భవాని, నాగమల్లేశ్వరరావు, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, అధ్యాపకులు డా. సి. వి. మురళీధర్, డా. శాంతికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

